తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల
పెద్దపల్లి | జగిత్యాల
కామారెడ్డి
ఆదివారం
16 నవంబర్ 2025
పేజీలు : 8
Follow :



# రాజన్న ఆలయ అభివృద్ధి ఆగదు

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**ఎల్లారెడ్డిపేట, నవంబర్ 15, (జనంసాక్షి)** :రాజన్న ఆలయ అభివృద్ధి ఎవరు అడ్డుకున్న ఆగదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని రాజన్నపేట గ్రామంలో శనివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శివాలయంలో కాలభైరవ స్వామి ప్రతిష్ట సందర్భంగా ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డితో కలిసి ఆలయంలో గ్రామస్థులతో మాట్లాడారు. రాజన్నపేట గ్రామంలో ప్రజలందరూ ఏకదాటిగా శివాలయాన్ని పునర్మిర్మాణం చేసుకొని కొత్తగా కాలభైరవ స్వామిని ప్రతిష్ట చేసుకోవడం గొప్ప విషయం అన్నారు. మన హైందన సంప్రదాయంలో భగవంతుడిని కులాలకతీతంగా, మతాలకతీతంగా కొలుచుకోవడం జరుగుతుందన్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని భక్తులకు తెలిపారు. ఆలయానికి వచ్చిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు అందించారు. ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ఆ కాలభైరవ స్వామికి మొక్కుకోవడం జరిగిందన్నారు. వేములవాడ ప్రాంతంలో నిర్మాణం చేస్తున్న రాజరాజేశ్వర స్వామి ఆలయానికి ప్రభుత్వం 140 కోట్ల రూపాయాలు కేటాయించి పనులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్, చత్తీస్‌ఘడ్ నుంచి భక్తులు ఇక్కడికి స్వామివారి దర్శనం కోసం వస్తున్నారని అన్నారు. 100 సంవత్సరాలకు సరిపడా వసతులను ప్రభుత్వం కల్పిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇందుకు ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందన్నారు. భారతదేశంలోని దక్షిణ కాశీగా వేములవాడ రాజరాజేశ్వర దేవస్థానం పేరుగాంచడం జరిగిందన్నారు. ఈ పనులు తన చేతుల మీదుగా జరగడం పూర్వజన్మలలో చేసుకున్న పుణ్యంగా భావిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కేకే మహేందర్ రెడ్డితో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ గుండాటి రామ్‌రెడ్డి, డైరెక్టర్లు సూడిది రాజేందర్, చెట్పల్లి బాలయ్య, రవీందర్, మెందు శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్‌లు ముక్క శంకర్, పడిగెల రవీందర్, నాయకులు గోంగూరి బాపురెడ్డి, భూపాల్ రెడ్డి, నమిలికొండ శ్రీనివాస్, కటిక రవి, గడ్డమీది దేవయ్య, బండారి బాల్‌రెడ్డి, చేపూరి రాజేశం, సురేందర్, గంట బుచ్చగౌడ్‌లు పాల్గొన్నారు.

# ఓసీపీ-3 ప్రాజెక్టు గైర్హాజరు కార్మికులకు కౌన్సెలింగ్



యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 15 (జనంసాక్షి) సింగరేణి ఆర్జీ-2 ఏరియాలో ఓసీపీ-3 లో పని చేస్తూ 2025వ సంవత్సరం అక్టోబర్ నెల వరకు 150 మాస్టర్ల కంటే తక్కువ హాజర్లు చేసిన ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. శనివారం ఓసీపీ-3 గని మేనేజర్ కార్యాలయంలో సింగరేణి యాజమాన్యం సర్క్యులర్ ప్రకారం విధులకు హాజరు కావడంలో నిర్లక్ష్యం చూపుతు గైర్హాజరు అవుతున్న ఉద్యోగులకు ఓసీపీ-3 గని సంక్షేమ అధికారి పి. సాయి కృష్ణ, అజీజ్‌లు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్‌లో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల అభిప్రాయాలను కూడా స్వీకరించి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని, విధులు సక్రమంగా నిర్వహించినట్లైతే సహాయ సహకారాలను అందిస్తామన్నారు. కానీ విధులకు హాజరు కావడం ప్రాధాన్యత కలిగి ఉండాలని వారు స్పష్టం చేశారు. ఉద్యోగులు విధులకు హాజరుకావడంలో నిర్లక్ష్యం చేస్తే దానివల్ల వ్యక్తిగతంగా వారికి, అలాగే సంస్థకు ఏ విధంగా నష్టం కలుగుతుందో వివరించారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం మీ అందరి అదృష్టమని మీ తల్లిదండ్రులు ఉద్యోగం చేసిన సమయంలో ఉన్న కష్టమైన పనులు ప్రస్తుతం లేవని, కావున ప్రతి ఒక్క ఉద్యోగి తమ యొక్క హాజరు శాతాన్ని పెంచుకొని సంస్థ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని సింగరేణి సంస్థ కల్పిస్తున్న సదుపాయాలు మరెక్కడ లేవని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఇప్పటి నుండి అయినా ఉద్యోగులు ప్రతినెల 20 మస్టర్ల చేయాలని సూచించారు. రెండు రోజులు నిర్వహించిన కౌన్సిలింగ్‌కు 28 మంది గైర్హాజరు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. ఈ కార్యక్రమములో ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి కే. రాజరత్నం, గని ఓఎస్ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.



### నిరుద్యోగ యువతకు ఉద్యోగాల మార్గదర్శి గా

# నిలుస్తున్న టాస్క్ సెంటర్

**తొమ్మిది మంది విద్యార్థినులకు టెలి పెర్ఫార్మెన్స్ కంపెనీలో ఉద్యోగాలు లభ్యం**

**పెద్దపల్లి,నవంబర్ 15(జనంసాక్షి) :**
తెలంగాణ ప్రభుత్వం స్థాపించిన టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నోలెడ్జ్) రీజినల్ సెంటర్ పెద్దపల్లి, జిల్లా నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఉద్యోగ అవకాశాలను అందిస్తూ ప్రశంసలు అందుకుంటోంది. వివిధ కోర్సులలో శిక్షణ పొందిన యువత ప్రముఖ సంస్థల్లో నియామకాలు పొందడం వరుసగా కొనసాగుతోంది.ఇటీవల టాస్క్ శిక్షణలో భాగమై ఇంటర్వ్యూలకు హాజరైన తొమ్మిది మంది విద్యార్థులు, టెలిపర్ఫార్మెన్స్ సంస్థలో కంటెంట్ మోడరేటర్ హోదాలో ఎంపిక కావడం విశేషం. వీరిని యు ట్యూబ్ ప్రాజెక్ట్‌లో నియమించనున్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు.టాస్క్ కేంద్ర ప్రతినిధులు మాట్లాడుతూ “జిల్లా యువత తమ కృషితో మంచి సంస్థల్లో ఉద్యోగాలు పొందడం ఆనందం కలిగిస్తోంది. ఇంకా ఎక్కువ మందికి శిక్షణ అందించి, వారిని ఉద్యోగ అవకాశాలకు దారి తీసేందుకు కట్టుబడి ఉన్నాం” అని తెలిపారు.పెద్దపల్లి జిల్లా యువతకు టాస్క్ రీజినల్ సెంటర్ ఆదర్శవంతమైన వేదికగా ఎదుగుతోంది.ఈ సెంటర్ సాయంతో ఉద్యోగాలు పొందుతున్న విద్యార్థులు, ప్రాంతీయంగా టాస్క్ ప్రభావాన్ని మరింత బలపరుస్తున్నారు.ఈ అవకాశాన్ని జిల్లాలోని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు.

### గాయత్రి విద్యానికేతన్ స్కూల్ విద్యార్థుల




# జకోటియా కవర్ ఫ్యాక్టరీ సందర్శనం

**పెద్దపల్లి,నవంబర్ 15(జనంసాక్షి) :**
గాయత్రి విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు జకోటియా కవర్ ఫ్యాక్టరీని సందర్శించి పరిశ్రమలకు అవసరమైన కవర్ల తయారీ విధానాన్ని సమగ్రంగా అధ్యయనం చేశారు. అల్ట్రాటెక్ వంటి సంస్థల కోసం తయారు చేసే కవర్లు, రైస్ బ్యాగులు, అలాగే వివిధ రకాల ఇండస్ట్రియల్ కవర్లు ఎలా రూపుదిద్దుకుంటాయో పిల్లలు ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ పరిశ్రమ దర్శనంలో భాగంగా విద్యార్థులు ముడి పదార్థాల వాడకం, కటింగ్, ప్రింటింగ్, స్టిచింగ్, లామినేషన్, చివరి దశ ప్యాకింగ్ వంటి మొత్తం తయారీ ప్రక్రియను నిశితంగా గమనించారు. ఫ్యాక్టరీ సిబ్బంది విద్యార్థులకు యంత్రాల పని విధానం మరియు ఉత్పత్తి నాణ్యత నియంత్రణపై వివరించారు.ఈ సందర్శనం ద్వారా విద్యార్థులు పాఠ్యపుస్తకాలకతీతంగా ప్రాయోగిక జ్ఞానం పొందడం విశేషం. పరిశ్రమల పని తీరు, ఉత్పత్తి దశలు, ఉద్యోగ అవకాశాలపై అవగాహన పెంపొందించడంలో ఈ ఫ్యాక్టరీ ట్రిప్ ఎంతో ఉపయోగపడిరదని ఉపాధ్యాయులు తెలిపారు.గాయత్రి విద్యానికేతన్ స్కూల్ నిర్వహించిన ఈ విద్యా యాత్ర విద్యార్థుల్లో పరిశ్రమలపై ఆసక్తిని పెంచింది.

## రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నలంద విద్యార్థులు



**ఆర్మూర్, నవంబర్ 15 ( జనంసాక్షి):**ఆర్మూర్ పట్టణం మామిడిపల్లిలో గల నలంద పాఠశాలలో ఆర్యభట్ట మెంటల్ ఎబిలిటీ పరీక్షను శనివారం నిర్వహించారు.ఇట్టి పరీక్షలో నలంద విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో ఉత్తీర్ణతను సాధించారు.మొదటి ర్యాంకు పి.శశికుమార్,రెండవ ర్యాంకు కే.రాజశ్రీ,ఏడవ ర్యాంకు ఎం.రాశి,ఎనిమిదవ ర్యాంకు ఏ.శివ రిషిత్,జి.శివకుమార్,తొమ్మిదవ ర్యాంకు పి.అక్షర,ఎం.ప్రాచి,కే సాక్షిత,పదవ ర్యాంకు దేవాన్షిక, ఓ.భార్గవ్ లు సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ప్రసాద్ ,ప్రిన్సిపాల్ సాగర్ ఉపాధ్యాయబృందంర్యాంకులుసాధించినవిద్యార్థిని,విద్యార్థులను అభినందించారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

### ముత్తారం ఏవో అనూష



**ముత్తారం నవంబర్ 15(జనంసాక్షి)**ఆయిల్ ఫామ్ పంట సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని కోటగిరి మండల వ్యవసాధికారి జె.అనూష అన్నారు.పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో వ్యవసాయ శాఖ,ఉధ్యాన శాఖ తోపాటు సహకార సంఘం,తిరుమల అయిల్ కేం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో శనివారం ఆయిల్ ఫామ్ సాగు-సస్య రక్షణ పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అనూష మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట మిగతా పంటలను పోల్చుకుంటే ఖర్చు కూడా చాలా తక్కువగా ఉంటుందన్నారు.ఈ పంటకు చీడపీడ పురుగుల బెడద తక్కువ అన్నారు.ఆయిల్ ఫామ్ పంటకు ఎరువులు కూడా తక్కువగా వాడుకోవచ్చని సూచించారు.దీనివల్ల రైతులకు ఉపయోగం కాకుండా పంట మార్పిడీ చేయడం వల్ల నేల సారవంతం కూడా పెరుగుతుందన్నారు.ఆయిల్ ఫామ్ పంటలో నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటలు కూడా సాగు చేసుకోవచ్చని తెలిపారు.తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందే పంట ఆయిల్ పామ్ పంట అని చెప్పారు.ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరి రావు,సీనియర్ ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డి,సిఈఓ దాసరి ప్రసాద్,ఏఈఓలు సౌమ్య,హారిక,శ్రీలేఖ,హెచ్ఈఓ రాజశేఖర్, అయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ అజయ్ తోపాటు రైతులు తదితరులు పాల్గొన్నారు

# స్ఫూర్తి శిఖరం.. భగవాన్ బిర్సా

**జగిత్యాల బ్యూరో నవంబర్ 15( జనం సాక్షి)**25 ఏళ్ల వయసులోనే బ్రిటిష్ సామ్రాజ్యవాదుల దోపిడీకి వ్యతిరేకంగా ఎదురొడ్డి పోరాడిన గొప్ప యోధుడు బిర్సా ముండా. ఆ మహనీయుని 150 జయంతి సందర్భంగా శనివారం జిల్లా కలెక్టరేట్లో జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత మాట్లాడుతూ,బ్రిటిష్ పాలకులు, స్థానిక భూస్వాములు గిరిజనుల భూములు ఆక్రమించి అనేక దురాగతాలకు పాల్పడుతున్న రోజుల్లో– భగవాన్ బిర్సా నాటి సామాజిక ఆర్థిక అన్యాయాన్ని ఎదిరించి నిలిచారని పేర్కొన్నారు. ప్రజల హక్కుల కోసం పోరాడారు. 'ధర్తీ ఆబా'(భూమికి తండ్రి)గా ప్రసిద్ధుడైన భగవాన్ బిర్సా 1890 దశకం చివరిలో 'ఉల్గలన్' పేరిట బ్రిటిష్ అరాచక శక్తులపై జరిగిన ఒక గొప్ప తిరుగుబాటుకు నాయకత్వం వహించారని స్మరించారు. భగవాన్ బిర్సా అడవిబిడ్డలు తమ భూమిని తామే సాగుచేసుకునే హక్కు కోసం, గిరిజన జాతుల ఆచారాలు, సాంఘిక విలువల గౌరవం తీసుకురావడం కోసం పోరాడినందుకు కేంద్ర ప్రభుత్వం అయన స్మారకంగా 2021 నవంబర్ 15 తారీఖు ను 'జన జాతీయ గౌరవ దివస్' భారత ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు,ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ అధికారి రాజ్ కుమార్ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఎట్టకేలకు తాత్కాలిక మట్టి రోడ్డు పూర్తి హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

**గంభీరావుపేట నవంబర్ 15( జనం సాక్షి ):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం సంబంధించిన లింగన్నపేట గంభీరావుపేట మానేరు వాగు పై తాత్కాలిక మట్టిరోడు పూర్తి చేయాలని ఇటీవల విద్యార్థులు రోడ్డు ఎక్కిన సంగతి తెలిసిందే, తాసిల్దార్ మారుతి రెడ్డి విద్యార్థులకు ఏబీవీపీ నాయకులకు మట్టి రోడ్డు పూర్తి చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు, దీనికి తోడు ఊరు పురోహితులు రాచర్ల పార్థసారథి రాజు పంతులు కృషి తో ఊపందుకున్న తాత్కాలిక మట్టి రోడ్డు ఎట్టకేలకు శనివారం రోజు పూర్తి కావడంతో తాత్కాలిక మట్టిరోడు పనులకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు విద్యార్థులు మరియు వివిధ గ్రామాల ప్రజలు అర్షం వ్యక్తం చేశారు,

## మధ్యాహ్న భోజనం ఒక్కరోజు బంద్

### ఇంటి నుంచే లంచ్ బాక్సులు తెచ్చుకున్న విద్యార్థులు



**ముత్తారం నవంబర్ 15(జనంసాక్షి)**మిడ్ డే మీల్స్ కార్మికుల ఒక్కరోజు సమ్మెతో ముత్తారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం బంద్ అయింది.దీంతో చాలా చోట్ల విద్యార్థులు ఇంటి నుంచే లంచ్ బాక్సులు తెచ్చుకుని తిన్నారు.కార్మికులకు పెంచుతామన్న జీతం రూ.2 వేలు ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు,ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల ఎదుట మధ్యాహ్న భోజన వంట కార్మికులు శనివారం సమ్మె నిర్వహించారు.దీంతో కొన్నిచోట్ల పిల్లలు మధ్యాహ్న భోజనం లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు..ఇలాంటి అసౌకర్యలు విద్యార్థులకు కలుగకుండా రాష్ట్ర ప్రభుత్వం చోరువ తీసుకోవాలని కోరుతున్నారు.

## పోసానిపేట మూలమలుపు వద్ద రేడియం ప్రమాద సూచికలు ఏర్పాటు



**కథలాపూర్, నవంబర్ 15 (జనం సాక్షి)**ఇటీవల పోసానిపేట శివారులో తరచూ ప్రమాదాలు జరుగుతుండడం వలన ప్రమాద నివారణ చర్యలలో భాగంగా శనివారం రోజు కథలపూర్ ఎస్సై నవీన్ కుమార్ పోసానిపేట మూలమలుపు వద్ద వేగాన్ని తగ్గించుటకై రేడియం స్టిక్కర్లు అతికించబడిన ప్రమాద సూచిక డ్రంబ్ లను ఏర్పాటు చేయబడేను. అంతే కాకుండా రోడ్డు కి ఇరువైపులా అధికంగా పెరిగిన గడ్డిని తొలగించి ప్రమాద నివారణ కై ముందస్తు చర్యలు తీసు కొనేను.మీ కథలాపూర్ పోలీస్

# కామారెడ్డిలో బీసీ సభకు బయలుదేరిన నాయకులు

**ముస్తాబాద్ నవంబర్ 15( జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం ఆవునూర్ గ్రామానికి చెందిన బీసీ అధ్యక్షులు నక్క దాసరి రవి ఆధ్వర్యంలో కామారెడ్డి లో జరుగుతున్న బీసీ ఆక్రోశ సభ 42% బీసీ రిజర్వేషన్లు సాధన సమితి అర్జున్ లో జరుగుతున్న సభకు మండలం నుండి అధిక సంఖ్యలో హాజరయ్యారు. పిట్ట రాజు, బండి ఆశ గౌడ్, జోడి చంద్రశేఖర్ గౌడ్, శివ చందు, శ్రవణ్, గోపన్నగారు శ్రీనివాస్, వెంకట్ రాజం, ఎల్ సారీ ఎల్లయ్య, బోయిని గంగాధర్, ఎండి సలీం, పెద్ద ఎల్లయ్య కాసారపు యాదగిరి ఎల్లయ్య, గీస బిక్షపతి, పాల్గొన్నారు



## యాదవులంతా సంఘటితమై హక్కులు సాధించుకుందాం



**మేడిపల్లి,నవంబర్ 15(జనంసాక్షి):** గ్రామ గ్రామాన యాదవులందరు సంఘటితమై హక్కులు సాధించుకుందామని యాదవ సంఘం జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు.. ఈ రోజు భీమారం మండలం కమ్మరి పేట గ్రామ యాదవ సంఘ సభ్యుల సమావేశాన్ని సంఘ భవనలో నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా ముఖ్య కార్యవర్గ సభ్యులు.. లతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని సభ్యత్వ నమోదుతో సంఘ బలోపేతం, సమస్యల పరిష్కారం,న్యాయంగా యాదవులకు దక్కాల్సిన హక్కుల సాధన తదితర విషయాలు చర్చించారు.. అనంతరం కమ్మరి పేట గ్రామ యాదవ సంఘ సభ్యులు మొత్తం 84 మంది సభ్యత్వం తీసుకోగ వారికి జిల్లా ఇంచార్జిలతో కలిసి సభ్యత్వ రసీదులు అందించిన జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్..ఈ కార్యక్రమ ంలో..కమ్మరి పేట గ్రామ యాదవ సంఘ పెద్ద మనుషులు, మహిపాల్, నరేష్, గంగ మల్లయ్య చిన్న మల్ల య్య సంఘ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ కుమార్



**మల్లాపూర్, నవంబర్15 (జనంసాక్షి)** మండల కేంద్రం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మరియు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్. నలపై లక్షల నాలుగు వేల ఆరు వందల నలపై రూపాయల విలువగల 40 కల్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులతో పాటు.మల్లాపూర్ మండలనికి చెందిన 398,000/- మూడు లక్షల తొంబై ఎనిమిది వేళ రూపాయల విలువ గల 20 సీఎం ఆర్ ఏఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమేష్ గౌడ్ ఎంపీ ఓ జగదీష్ గౌడ్ ఆర్ ఐ రాజేష్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ



**జమ్మికుంట, నవంబర్ 15 (జనం సాక్షి):**హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు జమ్మికుంట మండలంలోని 8 జిల్లా పరిషత్ హై స్కూల్స్,కేజీబీవీ, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ లలో పదవ తరగతి చదువుతున్న 227 మంది విద్యార్థులకు, ఇంటర్మీడియట్ చదువుతున్న 160 మంది విద్యార్థులకు మొత్తము 387 పరీక్ష ప్యాడులను ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ శనివారం రోజున ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ప్రిన్సిపాల్ ల చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిహెచ్. లచ్చయ్య, ప్రధానోపాధ్యాయులు బి.సురేష్ బాబు, డి.సుధాకర్ అధ్యాపకులు డి. శంకర్, ఆర్.ఉపేందర్,బి.నవీన్,బి.తిరుపతి,సిహెచ్ రాధా బుచ్చి రాములు,టి.రవీందర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**ముస్తాబాద్ నవంబర్ 15 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం అవునూర్ గ్రామ బద్ది భాను తండ్రి బద్ది జయసింహారెడ్డి శుక్రవారం 11 గంటల సమయం లో తన పొలం దగ్గర పనులు చేస్తుండగా షాటర్ వైరు తగిలి పడిపోయినట్లు స్థానికులు తెలిపారు గ్రామస్తులు గమనించి చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా హుటాహుటిన వెళ్లి చూడగా అప్పటికే మృతి చెందాడు.మృతి ని కుటుంబ సభ్యులు శోక సముద్రం లో మునిగిపోయారు. మృతిని కుమారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టంకు తరలించినట్టు ఎస్సై గణేష్ తెలిపారు

# జిల్లా యునైటెడ్ క్రిస్టియన్ ఫెలోషిప్ అసోసియేషన్ అధ్యక్షులుగా రెవడాఆర్.జీవ రత్నం



**జగిత్యాల బ్యూరో నవంబర్15( జనం సాక్షి)**జగిత్యాల జిల్లా యునైటెడ్ క్రిస్టియన్ ఫెలోషిప్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా జగిత్యాల సిఎస్ఐ వెస్లీ చర్చ్ పాస్టర్ రెవ.డా.ఆర్.జీవ రత్నంను ఎన్నుకున్నారు. 200 మందికి పైగా క్రైస్తవ పాస్టర్లు, నాయకులతో కలిసి సమాజ శ్రేయస్సు, అభ్యున్నతి కొరకు విస్తృతంగా పని చేయాలని, ఇందు కోసం ఒక అడహక్ కమిటితో జిల్లా కార్యవర్గం ఎన్నికలను నిర్వహించినట్లు అడహక్ కమిటి సభ్యులు శనివారం విలేకరులకు వెల్లడించారు. యునైటెడ్ క్రిస్టియన్ ఫెలోషిప్ 2025-2027 జిల్లా కార్యవర్గం ఎన్నికల కొరకు అడహక్ కమిటి ఇటీవల స్వీకరించిన నామినేషన్ లలో అన్ని పదవులకు ఒక్కొక్క నామినేషన్ మాత్రమే వచ్చినందున అన్ని పదవులను ఏకగ్రీవంగా తీర్మానించి ప్రకటిస్తునట్లు తెలిపారు. అలాగే ఉపాధ్యక్షులుగా పాస్టర్ ఎలియా మెంగు (మెట్పల్లి) పాస్టర్ డి.శాంతి కుమార్ (ధర్మపురి), ప్రధాన కార్యదర్శి పాస్టర్ ఏ. సిల్వాన్ ( జగిత్యాల), కోశాధికారి పాస్టర్ ఆర్.గిద్యోన్ (ఇబ్రహీంపట్నం), సహాయ కార్యదర్శులుగా పాస్టర్ గసికంటి సామ్యేల్ (భూషణ్ రావుపేట), జి. లాజర్ (శేకల్ల)లను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని మండలాల నుండి ఒక్కొక్కరిని మండల ఎక్జిక్యూటివ్ సభ్యునిగా ఎన్నుకోవటం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా పాస్టర్ సామ్యేల్ నాయక్ (మెట్పల్లి) ని గౌరవ జిల్లా అధ్యక్షులుగా, బ్రదర్ సతీష్ కుమార్ (కోరుట్ల )ని జిల్లా చీఫ్ అడ్వైజర్ గా జిల్లా అడహక్ కమిటి సభ్యులు దయానంద్ (కోరుట్ల) ఎలియా (కొడిమ్యాల ), దేవిడ్ (ధర్మపురి ), బెన్నీ (జగిత్యాల ), ప్రభు చరణ్ (జగిత్యాల) ను గౌరవ సలహాదారులుగా నియమించుకోవటం జరిగిందని తెలిపారు.

# మున్సిపాలిటీలో నిర్మితమైన తొలి ఇందిరమ్మ ఇల్లు

## ఇంటి నిర్మాణాన్ని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ రాజు



ఆర్మూర్,నవంబర్ 15(జనంసాక్షి)ఇల్లు లేని నిరుపేదలకు,ఆర్థికంగా వెనుక బడిన వర్గాలకు సొంతింటి కల ఆర్మూర్ మున్సిపాలిటీలో తొలి ఇందిరమ్మ ఇల్లు విజయవం తమైంది .ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారు అప్పం స్వర్ణలత రాజు దంపతులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించింది.సొంత స్థలం ఉన్న వారికి రూ. 5 లక్షల రూపాయలు విడతలవారీగా లబ్ధిదారుడు బ్యాంక్ ఖాతాలో జమ చేశారు.ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని 9వ వార్డులో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు అప్పం స్వర్ణలత రాజు ఇంటి నిర్మాణం చేసుకొని గృహప్రవేశం చేశారు.మున్సిపల్ పరిధిలోని తొలి ఇందిరమ్మ ఇల్లును మున్సిపల్ కమిషనర్ రాజు శనివారం పరిశీలించారు.ఇందిరమ్మ ఇంటి నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.విజయవంతంగా పూర్తయి గృహప్రవేశం చేసిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు.కమిషనర్ వెంట అధికారులు ఏఈ శృతి, వార్డు ఆఫీసర్ నాగరాజు,శివ విజయ్,బిల్ కలెక్టర్ రామ్ శంకర్ తదితరులు ఉన్నారు.

# దేవాలయాల నిర్మాణాలకు విరాళం అందజేత



**ముత్తారం నవంబర్ 15(జనంసాక్షి)**పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ కొందండ రామలయానికి అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణం కోసం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ సోదరుడు దొడ్డ సమ్మయ్య శ్రీదేవి-సమ్మయ్య రూ.1,50000వేల రూపాయలను విరాళాన్ని శనివారం దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. దేవాలయ నిర్మాణానికి పెద్దమొత్తంలో విరాళాన్ని అందించిన దొడ్డ సమ్మయ్య-శ్రీదేవి దంపతులను కమిటీ సభ్యులు అభినందించారు.ఈ కార్యక్రమంలో బిరుదు గట్టయ్య,మోతుకూరి కుమార్,పెయ్యాల భాస్కర్, కస్తూరి వీరేషం,మారం శంకర్,దొడ్డ వేంకట్ రాజం,బైరి దేవేందర్,ఉప్పు శివ తోపాటు తదితరులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి ఆదుకున్న పురుషుల పొదుపు సంఘం



**సైదాపూర్ నవంబర్ 15( జనం సాక్షి)** సైదాపూర్ మండలంలో పురుషులపొదుపు సమితి మండల అధ్యక్షులు పైడిపల్లి రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదర్శ పురుషుల పొదుపు సంఘంలో సభ్యుడైన కిషరా ఐలయ్య ఇటీవల మరణించినందున వారికి రావాల్సిన సామూహిక నిది ద్వారా 70.000రూ నియమిత పొదుపులు 12100రూబోనస్. 6355రూవిపత్సహాయం 10.000మొత్తం, రూ 98,455 వారి నామిని ఈశ్వరవ్వ సమితి సంఘ కార్యాలయంలో అధ్యక్షులు వామసాని వేణు ఉపాధ్యక్షులు నల్లాల ఓదెలు పాలకవర్గ సభ్యులు మేదర స్వామికొంకట రజనీకాంత్,బండి రాజుతాళ్ల నరేష్,చట్ల మొగిలి,పెద్దపల్లి రవీందర్కిసారా వెంకటేష్,మామిడి శ్రీనివాస్ బాలయ్య అనగోని వీరన్న పెండల గురువయ్య తదితరులు పాల్గొన్నారు

# చలో హుజురాబాద్ ప్రధాన కార్యదర్శుల బూత్ అధ్యక్షుల మీటింగ్



**కథలాపూర్ నవంబర్15(జనం సాక్షి)**భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ ఆదేశానుసారం ఈరోజు కథలాపూర్ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో బూత్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శుల సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో అధ్యక్షులు మారుతి మరియు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కొడిపెల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 19 తారీఖున హుజురాబాద్ లో జరిగే బూత్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్సులు మరియు సోషల్ మీడియా ఇంచార్జ్ ల సమావేశానికి మండలం నుండి అందరూ పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు ఈ కార్యక్రమంలో కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రాంచంధర్ మరియు చంద్ర శేఖర్ జీ పాల్గొంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో నరెడ్ల రవి,గాందారి శ్రీనివాస్,యాటకర్ల అశోక్,బండ అంజయ్య,ఆరే శివ, నారాయణ,సునీల్,ప్రసాద్,కిషోర్, రాజేష్,కమలాకర్,రాజాం,లింగమూర్తి బూత్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్సులు పాల్గొన్నారు.

# స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు



**సైదాపూర్, నవంబర్ 15 (జనం సాక్షి)** మండల కేంద్రంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు విద్యార్థులు ఒక రోజు ఉపాధ్యాయులు గా మారి పాటాలను బోధించారు. అనంతరం గిజు బాయ్ జయంతి సందర్భంగా విద్యార్థులకు పోటీలను నిర్వహించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ అనగోని తిరుపతి గౌడ్, ఉపాధ్యాయులు వున్నారు

# ఆదర్శ పాఠశాలలు నమూనా పార్లమెంట్




**సదా శివనగర్ నవంబర్ 14 (జనం సాక్షి)**బాల లా దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ ఆదర్శ పాఠశాల సదాశివ నగరి యందు మాక్ పార్లమెంట్ నిర్వహించడం జరిగింది. ఇందులో విద్యార్థులు అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీలుగా విడిపోయి దేశ సమస్యలపై చర్చించడం జరిగింది. ముఖ్యంగా ప్రశ్నోత్తరాల సమయంలో పెట్రోల్ ధరల పెంపునకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపడుతుందో తెలపాలన్నారు. కోవిడ్ తర్వాత విద్యావ్యవస్థ సంక్షోభంలో పడిపోయింది .ప్రభుత్వం ఏ విధంగా విద్యా వ్యవస్థను గాడిలో పెడుతుందో ప్రజలకు వివరించాలన్నారు. రైతులకు కల్పించే మద్దతు ధరపై స్వల్ప కాలిక చర్చ చేయడం జరిగింది. పార్లమెంటరీ రూల్స్ బంగం కలిగించే సభ్యులకు మార్షల్ ద్వారా పార్లమెంటు నుంచి బయటకు పంపించి వేయడం వంటి సన్నివేశాలను కన్నులకు కట్టినట్టుగా చూపించడం జరిగింది. ఇందులో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ రాజారెడ్డి , రమేష్ , మహేందర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# మార్క్ఫెడ్ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన

## జిల్లాకిసాన్ సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి



**మల్లాపూర్, నవంబర్15 (జనంసాక్షి)** మండల కేంద్రంలో మక్కల కొనుగోలు కేంద్రం సందర్శించడం జరిగింది అక్కడ ఉన్న రైతుల సమస్యలు తెలుసుకుని మరియు మార్క్ఫెడ్ ఏజెన్సీ వారిని పిలిపించుకొని వారి సమస్యలను తెలుసుకొని మొక్కలు 800 కింటలో జోకబడినవి ఉన్నాయి మాకు లారీల సమస్య ఉందని చెప్పడం జరిగింది వెనువెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా తెలియజేసి లారీలు కావాలని అధికారులకు చెప్పడం జరిగింది అధికారుల స్పందించి మేము పంపిస్తామని మాటే ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం మరిపెల్లి మల్లయ్య, బండారి రమేష్ సిరిపురం రవీందర్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి సోమయ్య పెరుమల రాజేందర్ గౌడ్ రైతులు నాయకులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపల్లి అంగన్వాడీ కేంద్రంలో బాలామృతం పంపిణీ

**జమ్మికుంట,నవంబర్ 15 (జనం సాక్షి):** జమ్మికుంట మండలం జగ్గయ్యపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం రోజున బాలామృతం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసీడీఎస్ సూపర్వైజర్ అపూర్వ,మార్కెట్ డైరెక్టర్ నాయినేని రాజేశ్వర్ రావు హాజరయ్యారు.అనంతరం టీచర్ సంధ్యారాణి అంగన్వాడీ కేంద్రంలో బాలామృతం పంపిణీ ఏర్పాట్లు చేయగా ఎస్ఏఎం లు పిల్లలకు బాలామృతం అందించి, పోషణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ తరగతులు ప్రారంభం



**గంభీరావుపేట నవంబర్ 15( జనం సాక్షి)**గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ తేదీ 16/11/2025 నుండి 1,3,5 సెమిస్టర్ తరగతులు ఉదయం 10:00 నుండి ప్రారంభం అవుతాయని. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. విజయలక్ష్మి స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ వి. వాణి ఒక ప్రకటనలో తెలిపారు. కావున విద్యార్థిని విద్యార్థులు హాజరు కావాలని తెలిపారు.

# భారతీయ జనతా పార్టీ మండల సమావేశం..

**గంభీరావుపేట నవంబర్ 15 (జనంసాక్షి):** గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేశ్ అధ్యక్షతన గంభీరావుపేట మండల నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆడెపు రవీందర్ గూడూరి భాస్కర్ నాయకులు పాల్గొని సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఈనెల 18వ తేదీన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాల్లో భాగంగా సిరిసిల్లలో నిర్వహించే భారీ పాదయాత్ర లో అధిక సంఖ్యలో పాల్గొనాలని అంతేకాకుండా 19 తేదీన హుజురాబాద్ లో నిర్వహించే సమావేశానికి ప్రతి బూత్ నుండి బూత్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి సోషల్ మీడియా కన్వీనర్లు సమావేశంలో పాల్గొని



విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు వాజిద్ హుస్సేన్ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షులు మోహన్ నర్సింలు నాయకులు గంట అశోక్ గుర్రం నాగరాజుగౌడ్ కావేటి దుర్గేష్ స్వామి ఆంజనేయులు సర్వోత్తమ్ నర్సింలు రవీందర్ శ్రీనివాస్ చారి సంతోష్ చారి దేవేందర్ యాదవ్ ప్రసాద్ చంద్రం యాదవ్ రాజు రెడ్డి పుల్యా నాయక్ సంగని లింగం రవీందర్ నాయక్ రాజు శ్రీనివాస్ గౌడ్ నవీన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎపిహెచ్ఆర్సి జిల్లా యూత్ ప్రెసిడెంట్గా కళ్యాణ్



**పెద్దపల్లి,నవంబర్ 15(జనంసాక్షి) :** ఎపిహెచ్ఆర్సి చైర్మన్ అండ్ ఫౌండర్,జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి నడిమింటి చంద్రకళా రెడ్డి ఆదేశాల మేరకు అసోసియేషన్ ఫర్ పీపుల్ ఫర్ హ్యూమన్ రైట్స్ కన్వెన్షన్ పెద్దపల్లి జిల్లా యూత్ ప్రెసిడెంట్గా సిలారపు కళ్యాణ్ ను నియమించినట్లు ఏపీహెచ్ఆర్సి రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ తక్ధీర్ ఆలీ ప్రకటించారు.కళ్యాణ్ చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించిన అసోసియేషన్,ఆయనకు ఈ కీలక బాధ్యతలను అప్పగించినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా సిలారపు కళ్యాణ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా కార్యవర్గంలో చోటు కల్పించినందుకు సంతోషం వ్యక్తం చేశారు.గ్రామ,వార్డు స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అసోసియేషన్ను అంచలంచెలుగా బలోపేతం చేస్తానని హామీ ఇచ్చారు.జిల్లా ప్రజల కష్టనష్టాలను,సమస్యలను తెలుసుకుని,వాటిని అసోసియేషన్ దృష్టికి తీసుకెళ్లి,రాష్ట్ర కార్యవర్గం సహకారంతో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని పేర్కొన్నారు.తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు తక్ధీర్ ఆలీకి,జాతీయ అధ్యక్షురాలు నడిమింటి చంద్రకళా రెడ్డికి,ఇతర రాష్ట్ర,జిల్లా కార్యవర్గ సభ్యులకు,అసోసియేషన్ నేతలకు కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా యూత్ ప్రెసిడెంట్గా నియమితులైన సిలారపు కళ్యాణ్ కు పలువురు కార్యవర్గ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉపాధ్యాయురాలికి ఘనసన్మానం

రామడుగు(జనంసాక్షి): శ్రీ ప్రగతి పాఠశాలలోని ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు జానకి దేవికి ఇంగ్లీష్ విభాగంలో శాతవాహన యూనివర్సిటీ నుంచి మాస్టర్ డిగ్రీలో గోల్డ్ మెడల్ ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మునీందర్ రెడ్డి, డైరెక్టర్స్ శ్రీనివాస్ రెడ్డి, భూమయ్య, గోవర్ధన్ రెడ్డి, తిరుపతి గౌడ్, రాజు, ఇంచార్జెస్, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.



### ఉమ్మడి జిల్లా అథ్లెటిక్ 200 మీటర్ల విభాగంలో

## మొదటి స్థానం పొందిన ఉత్తునూర్ విద్యార్థి

**సదా శివనగర్ నవంబర్ 15 (జనంసాక్షి)** సదా శివనగర్ మండలం ఉత్తనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల-ఉత్తునూర్ నందు చదువుతున్న విద్యార్థి లకావత్ శేఖర్, ఉమ్మడి నిజామాబాద్ మరియు కామారెడ్డి జిల్లాల అథ్లెటిక్స్ 200m విభాగం సెలక్షన్లో మొదటి స్థానాన్ని పొందినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు K.శ్రీనివాస్ రెడ్డి గారు అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల AAPC చైర్మన్ బాలం బాయి , ఉపాధ్యాయ బృందం జూకంటి బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బిసి వాదం గెలిచింది

### - కాంగ్రెస్ బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు దొండి రమణ



**ఆర్మూర్,నవంబర్ 15(జనంసాక్షి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీసీ వాదం గెలిచిందని, బీసీలపై సవతి తల్లి ప్రేమను చూపుతున్న బిజెపి, బీఆర్ఎస్ పార్టీలకు రాబోయే రోజుల్లో బుద్ధి చెబుతామని కాంగ్రెస్ బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు దొండి రమణ హెచ్చరించారు.బీసీలందరూ ఏకమై పోరాడుతూ విద్య,ఉద్యోగ,ఉపాధి స్థానిక సంస్థల రిజర్వేషన్లు సాధించుకునేందుకు కృషి చేయాలన్నారు.ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో రానున్న సంస్థ గత ఎన్నికల్లో బీసీలను ఎక్కువ సంఖ్యలో గెలిపించుకొని, ఆర్మూర్ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## రాష్ట్రస్థాయి యోగ ఎంపిక పోటీలు ప్రారంభం



**రామడుగు(జనంసాక్షి):** రామడుగు మండలం వెలిచాల జడ్పీహైస్కూల్లో రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ యోగ ఎంపిక పోటీలను డిఈఓ శ్రీరామ్ మొండయ్య,మాజీ ఎంపీపీ వీర్ల నర్సింగరావు ప్రారంభించారు. రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల నుంచి 240 మంది క్రీడాకారులు 80 అధికారులు నిర్వాహకులు ఈ పోటీలకు హాజరయ్యారు.అండర్ 14, 17 విభాగాల్లో యోగ పోటీలు మొదలయ్యాయి. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర జట్టులో ప్రతినిత్యం వహించనున్నారు. కోలకతాలో అండర్ 14, త్రిపుర రాజధాని అగర్తలలో అండర్ – 17 జాతీయస్థాయి పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు పాల్గొంటారని ఆయన తెలిపారు.డీసీబీ చైర్మన్ భగవంతుయ వీర్ల హనుమంతరావు ఎంఈఓ రంగనాథ్ శర్మ సరస్వతి హై స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ ఎంపీ ఓ శ్రావణ్ కుమార్ చాట్ల శ్రీధర్ సెక్రటరీ శ్యాంసుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధి విషయంలో ప్రజలు మోదీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు

- బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించడం పట్ల సీనియర్ బీజేపీ నాయకులు కాశెట్టి కుమార్ హర్షం
- స్థానిక ఎన్నికల్లోనూ సత్తా చాటుతాం
- తెలంగాణలోనూ ఈసారి బీజేపీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు
- సీనియర్ బీజేపీ నాయకులు కాశెట్టి కుమార్

**హుజురాబాద్, నవంబర్ 15 (జనంసాక్షి) :** దేశ అభివృద్ధి విషయంలో ప్రజలు మోదీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, తెలంగాణలోనూ ఈసారి బీజేపీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని బీజేపీ సీనియర్ నాయకులు, కౌ ఫౌండేషన్ చైర్మన్ కాశెట్టి కుమార్ ధీమా వ్యక్తం చేశారు.బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించడం పట్ల కాశెట్టి కుమార్ హర్షం వ్యక్తం చేశారు. బీహార్ లో బీజేపీ పై ఎన్ని విష ప్రచారాలు చేసినా నమ్మకుండా కుట్రలను తిప్పి కొట్టి బీహార్ ప్రజలు ఇచ్చిన తీర్పు అభినందనీయమని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాశెట్టి కుమార్ మాట్లాడుతూ...దేశ వ్యాప్తంగా బీజేపీ గాలి వీస్తోంది. తాజాగా బిహార్ లో వచ్చిన ఫలితాలే ఇందుకు నిదర్శనం. ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో భారత్ విశ్వగురు స్థానంలోకి వస్తోం ది. రక్షణ రంగంలో తిరుగులేని శక్తిగా అవతరించింది. దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు విదేశీ శక్తులు కుట్రలు చేస్తున్నాయి. మరోవైపు దేశంలోని కొన్ని విచ్ఛిన్నకర శక్తులు విదేశీ కుట్రదారులకు సహకరిస్తున్నాయి. వీటన్నింటినీ దేశ ప్రజలు గమనిస్తున్నారు. తెలంగాణలోనూ ఈసారి బీజేపీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

**స్థానిక ఎన్నికల్లోనూ సత్తా చాటుతాం-కాశెట్టి కుమార్**



ఓట్ల చోరీ చేశారంటూ కాంగ్రెస్ కూటమి చేసిన దుష్ప్రచారాన్ని బిహార్ ప్రజలు తిప్పికొట్టారు. బిహార్ ఎన్నికల ఫలితాలు మరోసారి దేశానికి దిశానిర్దేశం చేశాయి. రానున్న ఎన్నిక, నగరపాలక, జిల్లా ప్రజాపరిష ఎన్నికల్లో ఎన్నికల్లో బీజేపీ గెలుచుకుంటుంది. ఎప్పుడు స్థానిక ఎన్నికలు నిర్వహించినా విజయం బీజేపీదే.

**బీజేపీతోనే దేశానికి శ్రీరామరక్ష- కాశెట్టి కుమార్**

ప్రపంచంలో ఎవరికీ తల వంచకుండా భారతదేశాన్ని సగర్వంగా నిలబెట్టింది బీజేపీ ప్రభుత్వమే. ప్రధాని మోదీ ఆ ధ్వర్యంలో దేశంలో సం క్షేమ, అభివృద్ధితో పాటు అంతర్జాతీయ వ్యవహారాల్లో భారత్ తిరుగు లేని శక్తిగా మారింది. బీజేపీకి కౌంట్ డౌన్ మొదలైందని చెబుతున్న కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీలకు బిహార్



విజయంతో క్లారిటీ వచ్చినట్లే. ప్రపంచం వసుదైక కుటుంబం మాదిరిగా ఉండాలని కోరుకునే భారత్ సమున్నత స్థానానికి రావాలంటే బీజేపీనే గెలిపించాలి. బీజేపీతోనే దేశానికి శ్రీరామ రక్ష అని కాశెట్టి కుమార్ అన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా డ్రైనేజీ నిర్మాణం అడ్డుకున్న గ్రామస్థులు

**సెట్ బ్యాక్ చేయకుండా సుమారు 14 లక్షల డ్రైనేజీ నిర్మాణం**

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 15, (జనంసాక్షి) :
ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో గొల్లపల్లి నుండి గంభీరావుపేట వెళ్లే ప్రధాన రహదారి రాచర్ల బొప్పాపూర్ గ్రామ శివారులో సుమారు 14 లక్షల నిధులతో నిబంధనలకు విరుద్దంగా డ్రైనేజీ నిర్మాణం చేపట్టడంతో శనివారం గ్రామస్థులు ఇట్టి డ్రైనేజీ నిర్మించవద్దని ఆందోళన చేశారు. ఆర్అండ్‌బి నిబంధనలకు వీరుద్ధంగా పనులు జరుగుతున్నాయని గ్రామస్థులు ఆర్అండ్‌బి అధి కారులకు గ్రామస్థులు పలుమార్లు ఫోన్ చేసి తెలిపిన పట్టించు కోవడంలేదని అధికారులపై గ్రామస్థులు తీవ్రంగా మండి పడ్డారు. వెంటనే డ్రైనేజీ నిర్మాణం రోడ్డు మధ్యలో నుంచి 33 ఫీట్లు సెట్ బ్యాక్ చేసి నిర్మించాలని లేనియెడల ఆందోళన చేపడుతామని గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి పంతుల వారి సంతోష్, గ్రామస్థులు లింగమ్మగారి భాస్కర్, ఇల్లెందుల శ్రీనివాస్ రెడ్డి, రామ భీమేశ్వర్, వంగ బాపురెడ్డి, ల్యాగల సతీష్, మిట్టపల్లి లక్ష్మణ్, నీరటి భాను, చల్ల పద్మారెడ్డి, ఏలూరి శ్రీనివాస్, ముత్యాల చంద్రం, పోచంపల్లి మహేష్, జల్లి దేవయ్య, జల్లి చంద్రయ్య, చేపూరి రమేష్, మారుపాక నారాయణ, గ్రామస్థులు పాల్గొన్నారు.






## 19న కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభను జయప్రదం చేయండి

**సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు అశోక్**

**యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 15 (జనంసాక్షి) :**
భారత విప్లవోద్యమ నేత ప్రతిఘటన పోరాటయోధుడు సిద్ధాంతకర్త కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభను ఈ నెల 19న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బీ. అశోక్ తెలిపారు. శనివారం ఐఎఫ్‌టీయు కార్యాలయంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ. ఆధ్వర్యంలో "వాల్ పోస్టర్ ఆవిష్కరణ" చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారతదేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం చేయడానికి పురోగమింప చేయడానికి కామ్రేడ్ సిపి తన కాలమంతా కృషి చేశాడని తెలిపారు. విప్లవోద్యమ ఎదుర్కొంటున్న అనేక అనేక సమస్యలను అధిగమించటానికి కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డిలాగా తీవ్రమైన సైదాంతిక అధ్యయనాన్ని కఠిన పరిస్థితుల్లోనూ పట్టుదలతో కార్యకర్తలు పని చేయాలని కోరారు. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి ప్రతిఘటన పోరాట రూప శిల్పి గొప్ప విజ్ఞాన వేత్త మార్క్సిస్టు సిద్ధాంతకర్త ప్రజల్ని ఆకట్టుకునే వక్తగా మంచి రచయితగా ఉద్యమ నిర్మాతగా దేశమంతటా పేరు ప్రఖ్యాతలు సంపాదించిన మహా విప్లవోద్యమ నేత ఆయనను స్మరించుకుంటూ ఈ వర్ధంతి సభకు ప్రజలు ప్రజాస్వామ్య వాదులు మేధావులు హాజరై జయప్రదం చేయవలసిందిగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు ఈ. గట్టయ్య, కే. రాజేశ్వరి, ఆర్. మధునమ్మ, కే. శారద, ఈ. పోచం, టి. రాములు, అక్కపాక రాయమల్లు, రమేష్, దుర్గం లక్ష్మి, రజిత, సుగుణ, విజయలక్ష్మి. తదితరులు పాల్గొన్నారు.



## పిఓ జింగిటి రాజశేఖర్‌కు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సన్మానం

**ప్రవీణ్ బి ఫాటింగ్ కు ఆత్మీయ స్వాగత సన్మానం**

**యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 15 (జనంసాక్షి) :**
సింగరేణి ఆర్జీ-3 ఏరియా ఓసీపీ-1 ప్రాజెక్టులో పీఓ గా పని చేసి ఓసీపీ-2 పీఓగా బదిలీపై వెళ్లుతున్న జింగేటి రాజశేఖర్‌ని వివిధ యూనియన్ ఐఎన్‌టీయూసీ, హెచ్‌ఎంఎస్, సీఐటీయూ, టీబీజీకెఎస్, ఏఐటీయూసీ, బీఎంఎస్ నాయకులు శనివారం ఓసీపీ-1 బేస్ వర్క్‌షాప్, సైట్ కార్యాలయంలో శాలువాతో సన్మానించి వీడ్కోలు, అలాగే ఓసీపీ-1కి నూతనంగా పీఓగా నియమితులైన ప్రవీణ్ విపాంటింగ్‌కి ఆహ్వానిస్తూ శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.... గని ఉద్యోగులతో కుటుంబ సభ్యులుగా కలిసి స్నేహపూర్వకంగా పనిచేసిన పిఓ జింగిటి రాజశేఖర్‌ను ఇదే ఏరియాలో ఓసీపీ-2లో తన అనుభవం, కంపెనీ అవసరాల దృష్ట్యా సింగరేణి యాజమాన్యం బదిలి చేసిందన్నారు. బదిలీ అనేది సహజమని, గతంలోని సహాయ మేనేజర్‌గా వచ్చేసి షిఫ్ట్, జనరల్ షిఫ్ట్ ఇన్చార్జిగా ఉద్యోగులతో కుటుంబ సభ్యుడిగా పనిచేసి, పదోన్నతితో బదిలి అయి తిరిగి గత సంవత్సరం ప్రాజెక్టు అధికారిగా విచ్చేసి సంవత్సరం కాలం పాటు ఉద్యోగులతో గని పైఅధికారిగా అందరితో మృదు స్వభావంతో పనిచేసిన తీరును కొనియాడుతూ, వారు పదోన్నతిలో ఉన్నందున తిరిగి జనరల్ మేనేజర్‌గా, మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యాక్షుడు కోట రవీందర్ రెడ్డి, నాయకులు జక్కుల దామోదర్‌రావు, గడ్డం తిరుపతియాదవ్, ఎనగందుల సదానందం, నారెట్ల శ్రీనివాస్‌రావు, కుమారస్వామి, కిషన్ రెడ్డి, వెంకటరాజం, సిరాజోద్దీన్, టీ. ఆనంద్, డీటీరావు, వెంకటస్వామి, అధికారులు సంక్షేమాధికారి కోక సాయిస్వరూప్, బైరి రమేష్, జనార్దన్, కేవీ రమణారెడ్డి, కిషన్, అజయ్‌కుమార్, ఫణీంద్ర, అబ్దుల్ నబీ, నాయకులు మల్లారెడ్డి, సంపత్‌రెడ్డి, కొలిపాక సారయ్య, సాంబయ్య, ప్రవీణ్‌రెడ్డి, మహమ్మద్ ఇస్మాయిల్, పూర్ణాకర్, రాఘవ రెడ్డి, వే. వేణుగోపాల్‌రావు, సత్యారావు, చుక్కల కుమార్, బాలాంకూస్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్సిని వెంటనే ప్రకటించి అమలు చేయాలి

## టీపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అనిల్

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 15, (జనంసాక్షి) :
టిఆర్‌సిని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని, టీచర్ల పెండింగ్ బిల్లులను విడుదలన చేయాలని టీపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమాల పాఠశాలలో టీపిటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్ మాట్లాడుతూ గత పిఆర్సి గడువు ముగిసి రెండేళ్లు గడిచినప్పటికి కొత్త కమిషన్ రిపోర్టును బహిర్గతపరిచి పిఆర్‌సి ప్రకటించకపోవడం ఉద్యోగుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని అన్నారు. ఉద్యోగులకు వెంటనే పిఆర్‌సిని ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల హక్కుగా రావలసిన వివిధ రకాల ఆర్థిక బిల్లులను ప్రభుత్వం సంవత్సరాల తరబడి చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. పెండింగ్లో ఉన్న టీచర్ల ఆర్థిక బిల్లులను మరియు డిఏలను వెంటనే విడుదల చేయాలన్నారు. ఉపాధ్యాయులను తరగతి గది బోధనకు దూరం చేసే రకరకాల శిక్షణలను, ఆన్‌లైన్ కార్యక్రమాలను విద్యాశాఖ రద్దు చేయాలని, పాఠశాలల్లో పర్యవేక్షణ కోసం డిప్యూటేషన్ పద్ధతిలో టీచర్లను సమ్మెకాలపు వేతనాన్ని వెంటనే చెల్లించాలని, మోడల్ స్కూల్ గురుకుల టీచర్లకు 010 పద్దు ద్వారా జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. పెన్షనరీ ప్రయోజనాలను వెంటనే విడుదల చేయాలని, హెల్త్ కార్డులను జారీ చేయాలని కోరారు. ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాటలే మార్గమని, ఉపాధ్యాయులు టీపిటీఎఫ్ నిర్వహించబోయే ఉద్యమాలలో అధిక సంఖ్యలో పాల్గొని సమస్యల పరిష్కారానికి కదిలి రావాలని కోరారు. ఈ సమావేశాలలో జిల్లా కమిటీ కార్యదర్శి చకినాల రామచంద్రం, టీపిటిఎఫ్ ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షులు కదిరె శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి సతీష్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కన్నం గంగయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామంద్రం, కదిరె రమేష్, సురేందర్, బలరాం, శ్రీకాంత్, భారతం శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.




## నారాయణపూర్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి

**ఎల్లారెడ్డిపేట, నవంబర్ 15, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రంలోని నారాయణపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం జిల్లా విద్యాధికారి వినోద్ ఆకస్మికంగా సందర్శించారు. మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులను వివిధ సబ్జెక్టులలో గల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని అన్ని రకాల రిజిస్టర్‌లను పరిశీలన చేశారు. పాఠశాల పనితీరును ప్రధానో పాధ్యాయులు చంద్రశేఖర్‌ను అడిగి తెలుసుకు న్నారు. పదవ తరగతి పరీక్షలలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.

